## బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దికి ఆర్‌పీఐ మద్దతు



జన్ను సాంబయ్య, ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు

నల్లబెల్లి, నవంబర్ 7: అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయంటే బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధే కారణమని, అందుకే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

## 'పెద్ది' గెలుపు కోసం పూజలు



పూజలు చేస్తున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్

నర్సంపేట, నవంబర్ 7: నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలవాలని కోరుతూ ఆలయాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పూజలు చేశారు. నర్సంపేటలోని శివాంజనేయస్వామి ఆలయంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్ పూజలు చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నల్లా మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంపరాజేశ్వర్‌గౌడ్, కౌన్సిలర్ సునీతా రఘునాథ్ కొమ్మాల నర్సింహస్వామి ఆలయంలో మెట్టుమెట్టుకు కొబ్బరికాయలు కొట్టారు.



కొమ్మాలలో మెట్టు మెట్టుకూ కొబ్బరికాయ కొడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, కౌన్సిలర్ సునీత

## ఎన్నికల నిబంధనలను పాటించాలి

నర్సంపేట, నవంబర్ 7: ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని నర్సంపేట ఏసీపీ తిరుమల్ మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. అభ్యర్థులు ర్యాలీలు, మీటింగులు, ఇంటింటా ప్రచారాల్లో ప్రచార రథాలు తిప్పుకునేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 6గంటల మధ్య ఎన్నికల ప్రచారం చేయొద్దని తెలిపారు. ఎవరైనా కోడ్ ఉల్లంఘిస్తే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఓటు విలువ తెలియజేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 7: మండల కేంద్రంలోని కేజీబీవీ, సిద్దార్థ స్కూల్‌లో జిల్లా కన్స్యూమర్, తెలంగాణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై తోట మహేందర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, బంధువులకు ఓటు విలువ తెలియజేయాలని సూచించారు. డబ్బులకు, మద్యానికి ఓటును అమ్ముకోవద్దని చెప్పారు. ఓటరు చైతన్య కరపత్రాలను ఆవిష్కరించారు. సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, విజిలెన్స్ కమిటీ మెంబర్ వసంత, యాదగిరి పాల్గొన్నారు.

## రూ.10వేల విలువైన లిక్కర్ పట్టివేత

నెక్కొండ, నవంబర్ 7: మండలంలోని వెంకటాపురంలో కొండపల్లి వెంకటయ్య లిక్కర్ అమ్ముతుండగా, తనిఖీ చేసి రూ.10వేల విలువైన మద్యం పట్టుకున్నట్లు నెక్కొండ సీఐ హథీరామ్, ఎస్సై జానీపాషా మంగళవారం తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంక్రీట్ మిల్లు కూలీ మృతి

నల్లబెల్లి, నవంబర్ 7: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దుగ్గొండి మండలం మహ్మదాపురానికి చెందిన బరిగెల రామచంద్రు(52) కాంక్రీట్ మిల్లు కూలీగా పనిచేస్తున్నాడు. శనిగరం గ్రామంలో పని ముగిసిన తర్వాత బొలెరోలో ఇంటికి వెళ్తుండగా నల్లబెల్లి మండల కేంద్రంలో డ్రైవర్ హఠాత్తుగా బ్రేక్ వేయడంతో జారి రోడ్డుపై పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. తోటి కూలీలు అతడిని నర్సంపేట ఏరియా దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. భార్య బరిగెల వనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నైనాల నగేశ్ తెలిపారు.



నర్సంపేట: 15వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



నర్సంపేట రూరల్ : కమ్మపల్లి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ రంగారెడ్డి, నాయకులు



నల్లబెల్లి: రేలకుంటలో పెద్ది గెలుపు కోసం ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

# 'పెద్ది'ని మరోసారి ఆశీర్వదించాలి

- చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలి
- ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. ఎమ్మెల్యే, అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.**

నర్సంపేట, నవంబర్ 7: పట్టణంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కౌన్సిలర్లతో కలిసి నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది గెలిచిన ఒకే దఫాలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేస్తారని తెలిపారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, బండి ప్రవీణ్, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, రాయిడి కీర్తి దుశ్యంత్‌రెడ్డి, గంప సునీతా రఘునాథ్, ఎండీ పాషా, రాజు పాల్గొన్నారు.

### గ్రామాల్లో ఇంటింటా పచారం

నర్సంపేట రూరల్: మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కమ్మపల్లిలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్గుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కోమాండ్ల గోపాల్‌రెడ్డి, నాయకులు పెండ్యాల భిక్షపతి, చిలువేరు శ్రీనివాస్, పెండ్యాల మునేందర్, రాజిరెడ్డి, దాసరిపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లాల కర్ణాకర్‌గౌడ్, సంకటి గణపతిరెడ్డి, దాసరి రాజిరెడ్డి, దాసరి బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, చేరాలు, పెరుమాండ్ల అనిల్, చిరంజీవి ఉన్నారు. నాగుర్లపల్లిలో మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల కట్టస్వామి, మచ్చిక రవితేజ, ముగ్దుంపురంలో బీఆర్ఎస్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, చాందావత్ అంజన్ కుమార్ జోరుగా ప్రచారం చేపట్టారు.



నర్సంపేట: దుగ్గొండి మండలం చలపర్తిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్,బీఆర్ఎస్ శ్రేణులు

### అమీనాబాద్‌లో..

చెన్నారావుపేట: మండలంలోని అమీనాబాద్‌లో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు కళ్లెపెల్లి సురేశ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జి కేతిడి వీరారెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, జడ్పీటీసీ పత్తినాయక్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, సొసైటీ చైర్మన్ మురహరి రవి, కడారి సాయిలు, రైతుబంధు గ్రామ కన్వీనర్ రాజేశ్, సర్పంచ్ జాటోత్ స్వామి, గ్రామ అధ్యక్షుడు ఐలయ్య, ఏఎంసీ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, శోభన్, ఆరెపెల్లి బాబు, కోట డేవిడ్, సాదు నర్సింగారావు, టేకుల స్వామి, కడగండ్ల యాకయ్య పాల్గొన్నారు.



నర్సంపేట: అంగడి రోడ్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్

### దుగ్గొండి మండలంలో..

నర్సంపేట: దుగ్గొండి మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ప్రజలు నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. తిమ్మంపేట, లక్ష్మీపురం గ్రామాల్లోనూ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. చలపర్తి, జీడికల్‌లో ప్రచారంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య పాల్గొన్నారు.

### రేలకుంటలో..

నల్లబెల్లి: మండలంలోని రేలకుంటలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నందిగామ, రేలకుంట లెంకాలపెల్లిలో సుమారు వంద మంది కార్యకర్తలు ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రచారంలో సర్పంచ్ రత్నాకర్‌రావు, దళిత సంఘాల నాయకులు మండల ఎన్నికల ఇన్‌చార్జిలు బట్టు సాంబయ్య, పరికి నవీన్, నాయకులు ఆకుల సాంబరావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు సారయ్య, రాజునాయక్ పాల్గొన్నారు.



నర్సంపేట: రెండో వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ రాజు,బీఆర్ఎస్ శ్రేణులు



నర్సంపేట: పదోవార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ పద్మప్రసాద్, బీఆర్ఎస్ శ్రేణులు



చెన్నారావుపేట: దళితుల ముఖ్య సమావేశంలో మాట్లాడుతున్న కళ్లెపెల్లి సురేశ్



నర్సంపేట రూరల్ : కమ్మపల్లిలో ఇంటింటా ప్రచారంలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్



నర్సంపేట రూరల్ : ముగ్దుంపురంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



నర్సంపేట రూరల్ : నాగుర్లపల్లిలో ఇంటింటా ప్రచారంలో ప్రజాప్రతినిధులు, నాయకులు